## అందరికీ అందుబాటులో రోగ నిర్ధారణ పరీక్షలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 14 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 12 జనవరి 2025



- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

# నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

**హైదరాబాద్,11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్‌లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్‌లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ వివరాలు 2లో

# సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

- సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు మృతి



**సిద్దిపేట, 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లాలో విషాదం నెలకొంది. వీకెండ్ కావడంతో పర్యటనకు వచ్చి కొండ పోచమ్మ సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం వివరాలు 2లో



# తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

- 27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే

**హైదరాబాద్,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26, వివరాలు 2లో

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

- భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి
- కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు

**భువనగిరి/హైదరాబాద్,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.



ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. వివరాలు 2లో



# కబ్జా భూముల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి

**సిరిసిల్ల,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.



# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్,11 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీలు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, వివరాలు 2లో

# భూభారతితో సమస్యలకు చెక్

- కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- పార్టీలో పనిచేసిన వారికే పదవులు
- సంక్రాంతి తరవాతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు



## సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. ఈ క్రమంలో వాళ్లందరూ డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు. మృతులను ధనుష్, లోహిత్, దినేశ్వర్, సాహిల్, జనిత్‌గా గుర్తించారు.

## తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళ వారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేం దుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

### - లారీని ఢీకొట్టిన బస్సు... అక్కడికక్కడే ముగ్గురు మృతి

**మహబూబ్‌నగర్, 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడి కక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసు కుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బర్స్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

## టెట్ పరీక్షలో గందరగోళం

### - సర్వర్ డౌన్‌తో 150మంది పరీక్షకు దూరం

**హైదరాబాద్,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శంషాబాద్- షాబాద్ రహదారిపై బైఠాయించారు.

## నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొం దించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మా ణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెళ్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపా యాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీ య యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆల యం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమ కొండ కాజీపేటలో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. నియోజకవర్గ రెండు మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి..నేను జిల్లా మంత్రిగా మీకు అండగా ఉంటానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఛైర్పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా ఛైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూభారతితో సమస్యలకు చెక్

- కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**నల్గొండ,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అధారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుం టామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



## త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- పార్టీలో పనిచేసిన వారికే పదవులు
- సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తర ణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూ హ్యంగా టీపీసీసీ చీఫ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.



## నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు



**నల్లగొండ,జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళు ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

# రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు









**హనుమకొండ ప్రతినిధి, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ ధర్మసాగర్ మండలంలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ హై స్కూల్ లో శనివారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులందరూ రంగోలి, ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, వ్యాసరచన పోటీలలో పాల్గొని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఎలిగెత్తి చాటారు. అలాగే డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి తో కలిసి విద్యార్థులు పతంగులు ఎగురవేశారు. విద్యార్థినీలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించాయి. దానితోపాటు గంగిరెద్దులవారు హరిదాసుల నృత్యాలు, విన్యాసాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి-అరుణ పాల్గొని సంక్రాంతి సంబరాలను భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ఘనంగా నిర్వహించారు. అనంతరం డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి-అరుణ మీడియాతో మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు అందించాలని, పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ఉన్నతగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ పండుగ ద్వారా మన ప్రాచీన సాంప్రదాయాలు, ఆచారాలు సంస్కృతి అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అందరికీ అందుబాటులో రోగ నిర్ధారణ పరీక్షలు

● డాక్టర్ గందె ఓంప్రకాష్ ప్రముఖ న్యాయవాది అడ్మినిస్ట్రేషన్ గందె శ్రీలత



**వరంగల్ ప్రతినిధి, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** అధునాతన పరికరాలతో అందరికీ అందుబాటులో రోగనిద్దాం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆదర్శ దయాగ్నస్టిక్స్ ఇమేజింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఓం ప్రకాష్ ప్రముఖ న్యాయవాది గందె శ్రీలతలు తెలిపారు వరంగల్ ములుగు రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ దయాగ్నోస్టిక్స్ ఇమేజింగ్ సెంటర్ ను ఓం ప్రకాష్ మాతృమూర్తి గందే చంద్రకళ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల ఆర్మూర్ పరీక్షలతో పాటు గృహ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక రాయితీని 10 శాతం నుండి 20% వరకు డిస్కౌంట్ ఉంటుందని వారు తెలిపారు ఇకనుంచి హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు తమ డయాగ్నస్టిక్ సెంటర్లో ముఖ్యమైన రోగనిర్ధారణ పరీక్షల పరీక్షలు బోన్ మోర్ అల్ట్రాసౌండ్ ఈసీజీ ఎక్రే హార్మోన్స్ తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రారంభోత్సవంలో డాక్టర్ పోలా నటరాజ్ డాక్టర్ గందె అక్షయ్ డాక్టర్ గందె ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

● "వేల గొంతులు- లక్షల డప్పులు"

**హసన్‌పర్తి, జనవరి 11(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామం మాదిగ పల్లెలో ఈనెల 19 న మందకృష్ణ మాదిగ హనుమకొండ కు ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్షలాది డప్పుల సన్నాహ సదస్సుకు వస్తున్న సందర్భంగా మాదిగలు ఉప కులాలు సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు పాల్గొని ఎస్సీ వర్గీకరణ సాధనకు తమ వంతు తోడ్పాటును అందించాలని దండోరా వేయడం జరిగింది.



# సన్ షైన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**పెద్దపల్లి, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో గల సన్ షైన్ స్కూల్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరేళ్లి సుజాత రమేష్ మరియు కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కరెస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ సూర్య భగవానుడు రాశి మారడాన్ని సంక్రమణం అంటారు. కానీ ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు సంచరించేటప్పుడు పెద్ద పండుగను జరుపుకుంటారు. అదే సంక్రాంతి పండుగ అని అన్నారు. సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుంది. కాబట్టి రైతులంతా సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారు. రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశువులను కూడా పూజిస్తుంటారు.నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను, దానిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ఈ రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించినట్లు తెలిపారు. అందులో విజేతలు ప్రథమ బహుమతి మౌనిక 2000, ద్వితీయ బహుమతి స్వరూప 1500, తృతీయ బహుమతి రిషిత 1000 , నాలుగవ బహుమతి సుప్రజ 500 రూపాయలు మరియు 5 ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించగా అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులంతా సంప్రదాయ వేషధారణలో విచ్చేసి కార్యక్రమాన్ని ఆనందమయం చేశారు. ఈ కార్యక్రమంలో నిహారిక, మమత ,చిత్ర ,జెస్సి ,నరేష్ ,శ్రీలక్షిత ,లతా సుప్రియ నిహారిక,లీల, సుష్మిత మరియు విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 11(పీసీ డబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కాల్సుకున్నారు.. ఈ సందర్భంగా ఇద్దరూ రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, మరియు ప్రజల సమస్యలపై చర్చించారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి యువతను ఆకర్షించడం, నాయకత్వ పటిమను అభివృద్ధి చేయడం వంటి కీలక విషయాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.ముందున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయవంతం చేయడం కోసం కార్యకర్తలతో సమన్వయం పాటించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఉద్దేశాన్ని మహేష్ కుమార్ గౌడ్ పంచుకున్నారు. ఈ క్రమంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి తమ నియోజకవర్గంలో ఉన్న క్షేత్రస్థాయిలోని పరిస్థితులను వివరించారు.టిపీసీసీ నాయకత్వం అందిస్తున్న మార్గదర్శకత్వంతో నియోజకవర్గానికి మరింత సేవలు అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము అని వారు పేర్కొన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశంసించిన మహేష్ కుమార్ గౌడ్ , పార్టీకి వారు అందిస్తున్న కృషిని కొనియాడారుప్రజలలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని మరింత పెంచేందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం నుంచి వారికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

# పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయా గోపురానికి రూ .2 లక్షల విరాళం

● రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు



**వెల్గటూర్, జనవరి 11 (పీసీ.డబ్ల్యూ. న్యూస్ ప్రతినిధి):** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో గల శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామివారిని శనివారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, వెల్గటూర్ మండల మాజీ ఎం.పీ.పీ. పొనుగోటి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. శ్రీనివాసరావుకు ఒగ్గుడోలు కళాకారులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం నాయకులు అభిమానులతో కలిసి గుట్టను ఎక్కి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసరావు దేవాలయ కమిటీ సభ్యులకు రూ .2 లక్షలు ఆలయం గోపుర నిర్మాణానికి విరాళంగా అందజేశారు. మల్లికార్జున స్వామి ఆలయానికి ధ్వజస్తంభం ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేస్తానని మాట ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీనివాసరావు తో కలిసి స్వామివారిని దర్శించుకున్న ఎండపల్లి మండల పాత్రికేయ మిత్రులు వారి సంస్థకు సంబంధించిన సూర్య (చిలుక సతీష్), నవ తెలంగాణ (బొడ్డు రాజేశం) క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు.-పరమార్శ ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామానికి చెందిన గంగదరి రాజయ్య ఇటీవల మృతి చెందగా వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను శ్రీనివాసరావు పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఆ తర్వాత బొట్ల వనపర్తి గ్రామంలో సంఘ దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆరోగ్యముతో చికిత్స పొంది ఈమధ్య ఆసుపత్రి నుండి వచ్చిన వెల్గటూర్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పత్తి పాక వెంకటేష్ ను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాడే సూర్య నారాయణ, జంగ మహేందర్, డ్యాగేటి ఉదయ్ ఎలుక రాజు, గెల్లు శేఖర్ తిరుపతి రెడ్డి, జాడి రాజేశం,రూప్ల నాయక్, కొత్త నర్సింహులు ఈదుల శ్రీనివాస్ రామస్వామి, చక్రధర్,లక్కాకుల శ్రీనివాస్ గోపు పోచయ్య, నాయకులు పాల్గొన్నారు.





# ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను శాలువకప్పిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి, జనవరి 11(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డిలు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదులోని ఆయన అధికార నివాసంలో శాలువను కప్పారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అభివృద్ధి కి సహకరించాలని కోరారు..

# పెద్దలింగాపూర్‌లో ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం...

- పాల్గొన్న కేంద్రమంత్రి బండి, ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**ఇల్లంతకుంట, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. రాఘవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, పసుల వెంకటి , అనంత గిరి వినయ్, రాజేందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి తో పాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం చేసిన నిందితుని అరెస్ట్: ఎస్ఐ సిఏచ్ రఘుపతి

**ఖానాపూరం, జనవరి 11(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలలో అశోక్ నగర్ గ్రామానికి చెందిన కళ్లేపు వెంకట నారాయణ ఇంట్లో ఈ నెల మొదటి వారంలో దొంగతనం జరిగింది అని, సుమారు 13 గ్రాముల బంగారు ఆభరణాలు, 32 తులాల వెండి ఆభరణాలు పోయినాయి అని ధరకాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకోగా,శనివారం రోజు అందజ 10:00 గంటలకు ఖానాపూర్ పై బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అట్టి వ్యక్తినీ విచారించగా అతని పేరు రాపోలు చింటూ తండ్రి (లేటు )శ్రీను గ్రామం కొమ్మల, ప్రస్తుతం వడ్డెర కాలనీ, నర్సంపేట అని తెలుపగా పంచుల సమక్షంలో విచారించగా అతని వద్ద నుండి 10,000/- రూ ల నగదు, 32 తులాల వెండి ఆభరణాలు రికవరీ చేసి ,అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచనైనది అని ఎస్ఐ రఘుపతి ప్రకటనలో తెలిపారు.



## నరేంద్ర విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**గంగాధర, జనవరి 11 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నరేంద్ర విద్యాలయంలో లక్ష్మీదేవి పల్లె రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, చిన్నారులు హరిదాసు వేషధారణలతో, అనంతరం భోగి మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలు జరిగాయి.శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీలు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, రాజేశం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులతో సరదాగా గడిపిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ టౌన్, జనవరి 11(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పలువురు పిల్లలతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. చిన్నారు వేసిన బంతులకు చక్కటి బ్యాటింగ్ నీ ప్రదర్శించారు. చిన్నారులకు క్రికెట్, వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్ లాంటి వివిధ రకాల క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. చదువుతో పాటు వివిధ రకాల క్రీడల్లో రాణిస్తే రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందనీ చెప్పారు.

## చైనా మాంజా చిక్కుకునీ విలవిలలాడిన కాకి...



**కరీంనగర్ టౌన్, జనవరి 11(పిసిడబ్ల్యు న్యూస్):** చైనా మాంజాతో గాలిపటాలు ఎగరవేస్తే చర్యలు తప్పవని పోలీసులు ఎంత హెచ్చరించినా కొందరు పెడచెవిన పెడుతున్నారు. కరీంనగర్ బస్టాండ్ వద్ద శనివారం ఓ కాకి చైనా మాంజాకు చిక్కుకుపోయింది. కాళ్లకు దారం చుట్టుకుపోవడంతో చాలా సేపు విలవిలలాడింది. అయితే సమాచారం అందుకున్న కరీంన గర్ బ్లూ క్రాస్ ఇన్చార్జ్ నారాయణ బస్సుపై ఎక్కి కాకి కాళ్లకు చిక్కుకున్న దారాన్ని తొలగించడంతో అది ఎగిరిపోయింది.

## గాడిపెల్లి భిక్షపతికి ఘన నివాళులు

**హసన్‌పర్తి, జనవరి 11(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామానికి చెందిన గాడిపెల్లి సతీష్ తండ్రి గాడిపెల్లి బిక్షపతి ఇటీవల మృతి చెందగా శనివారం దశదిన కర్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల సుదన్, మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు సందెల రాజు, మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజరపు భిక్షపతి మరియు పలువురు గ్రామస్తులు భిక్షపతి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి అతని ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## కొత్త పంచాయతీలకు సొంత భవనాలు...

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**శంకరపట్నం,జనవరి 11 (పిసిడబ్ల్యు న్యూస్):** నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయలతో నిర్మించతల పెట్టిన పంచాయతీ భవనం పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకు అనుగుణంగా మానకొండూర్ నియోజకవర్గంలోని కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయాలకు కొత్త భవనాల నిర్మాణాలకు పూనుకున్నట్టు వివరించారు. మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో జి. కృష్ణప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ రజిత–తిరుపతి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చయ్య, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా జనవరి 11(పి.సి.డబ్ల్యు న్యూస్):** పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని , ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు.మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి.కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలి తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి .

## ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్న సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు





**గంగాధర, జనవరి 11(పిసిడబ్ల్యున్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయినీలు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, చిన్నారులు హరిదాసు వేషధారణలతో, అనంతరం భోగి మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీలు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం జరిగింది. రంగవల్లులో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ వీరేశం, డైరెక్టర్ వీర నర్సయ్య లు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవు: బయ్యారం సీఐ రవి కుమార్



**బయ్యారం, జనవరి 11(పిసిడబ్ల్యు న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని గార్ల, బయ్యారం సీఐ రవి కుమార్ శనివారం హెచ్చరించారు. మండల వ్యాప్తంగా చైనా మంజా దారాల విక్రయాలపై బయ్యారం మండల కేంద్రంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. దాంతో తలెత్తే అనర్థాల పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.నైలాన్, సింథటిక్ దారాలతో పక్షులకు, పర్యావరణానికి,మనుషులకు హాని కలుగుతుందని,జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు.దానిని అమ్మినా, అక్రమ రవాణా చేసినా స్థానిక పోలీసులకు లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సీఐ రవి కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరుల ఆశాజ్యోతి "వడ్డే"...

- మహనీయుల చరిత్ర మరుగునపడొద్దు
- ఓబన్న జయంతిసభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం,జనవరి 11 (పిసిడబ్ల్యు న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆ మహనీయుడి చరితకు ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వడ్డె ఓబన్న చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 10 వేల మందితో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో పోరాడిన చరిత్ర ఓదన్నకు ఉందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఓబన్న అని కీర్తించారు. ఓబన్న వీరగాథను, చరిత్రను భావితరాలకు అందించా ల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం, జాతుల విముక్తి కోసం ఉద్యమించిన మహనీయులు ఎంతో మంది ఉన్నారని, అయితే వారికి సంబంధించిన చరిత్రను భావితరాలకు అందించక పోవడం వల్ల వారు తగిన ప్రాచుర్యం పొందలేకపోతు న్నారన్నారు. ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. వడ్డే కులస్తుల సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్న దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బస్వయ్యగౌడ్, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు మంజల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చల్ల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట రవి, జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి సంతోష్ కుమార్స్ మంజల రమేష్ ప్రచార కార్యదర్శి కొమ్మ రాజుల మహేష్, సభ్యులు చల్ల రాజు, కల్లూరి ఓదెలు, శివరాత్రి శ్రీనివాస్, బోదాసు కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు జి.శ్రీనివాస్, ఎండీ ఇసామొద్దీన్, బండారు తిరుపతి, షారుఖ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు చేస్తే ఉపేక్షించం

- టియుడబ్ల్యూజే జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ రవీందర్ హెచ్చరిక



**గంగాధర, జనవరి 11 (పీసీడబ్ల్యు న్యూస్):** పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో జర్నలిస్టులపై ఎవ్వరు దాడులు చేసిన ఉపేక్షించేది లేదని జిల్లా జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యూజే) దాడుల కమిటి కన్వీనర్ శ్రీరాం రవీందర్ హెచ్చరించారు. వృత్తిరీత్యా జర్నలిస్టులు అనేక అంశాలపై వార్తలు, కథనాలు రాస్తుంటారని అన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ అక్రమాలను వెలికి తీసే జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన, దాడులు చేసిన ఉపేక్షించే ప్రసక్తేలేదని అన్నారు. జర్నలిస్టు రాజకీయాలకు అతీతంగా వార్తలు, కథనాలు రాయడం జరుగుతుందని, వ్యక్తిగత కక్షలు, దురుద్దేశాలు జర్నలిస్టులకు ఉండవనే విషయం అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అధికారులు గ్రహించాలని సూచించారు. జర్నలిస్టులపై ఎవ్వరైన ఏ కారణంతో దాడులకు పాల్పడిన చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ గా శ్రీరాం రవీందర్ జిల్లా జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ గా శ్రీరాం రవీందర్ ను నియామకం చేసినట్టు జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ప్రకటించారు. గంగాధర మండల మన తెలంగాణ విలేకరిగా పని చేస్తున్న శ్రీరాం రవీందర్ గతంలో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గ సభ్యులుగా పని చేయగా, గంగాధర ప్రెస్ క్లబ్ కోశాధికారిగా పని చేశారు. జర్నలిస్టుల సమస్యపై మంచి అవగాహన, సీనియర్ జర్నలిస్టుగా అనుభవం గల శ్రీరాం రవీందర్ నియామకం పట్ల గంగాధర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులు చిందం రాజమౌళి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే) దాడుల కమిటి కన్వీనర్ గా తనను నియామకం చేసిన జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు, కార్యవర్గానికి, తన నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన మిత్రులకు శ్రీరాం రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## అనాథ ఆశ్రమంలో ఘనంగా ఆర్నార్డ్ జన్మదిన వేడుకలు

- అనాథ ఆశ్రమానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 11(పిసిడబ్ల్యు న్యూస్):** శనివారం టీఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎర్రోళ్ల సునీత కుమారుడు ఆర్నాల్డ్ జన్మదిన వేడుకలను శ్రీ సాయి అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ,కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు లు పాల్గొని జన్మదిన వేడుకలలో పాల్గొని ఆర్నాల్డ్ ని అభినందించి,జీవితంలో గొప్ప స్థాయిలో స్థిరపడలని దీవించారు. ఈ సందర్భంగా అనాధాశ్రమ నిర్వహణకు ఒక నెలకు సరిపడా నిత్యాసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్నాల్డ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా జన్మదిన వేడుకలను అనాథ ఆశ్రమంలో జరుకోవటం వారికి నా వంతు సహాయం చేయటం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి సునీత కుమారుడు ఆర్నాల్డ్ ను అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అనుముల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు కేజియా రాణి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోషిన్ కుమార్ సరిత తదితరులు పాల్గొన్నారు.



# గంగాధర మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా పంజాల ప్రశాంత్ ఎన్నిక



**గంగాధర, జనవరి 11 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా పంజాల ప్రశాంత్ ఎన్నికైనట్టుగా ఈరోజు కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, రానున్న రోజుల్లో గంగాధర మండలంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం మరియు పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తానని సందర్భంగా అన్నారు.భారతీయ జనతా పార్టీ గంగాధర మండలం నూతన అధ్యక్షునిగా నా ఎన్నికకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు గారికి,చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్, జిల్లా కోశాధికారి వైద రామానుజన్ ,మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దూలం కళ్యాణ్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ ,జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ కి, గంగాధర మండల బూత్ అధ్యక్షులకు,మండల నాయకులకు,జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# కాంగ్రెస్ పాలన ఏడాది అయినా కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు,ఆసరా పెన్షన్స్ ఇవ్వరా..?

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్.రెడ్డి



**కురవి, జనవరి11(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇండ్లు,ఆసరా పెన్షన్లు మంజూరి చేయకపోవడం శోచనీయమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ కురవి గ్రామ శాఖ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డ్స్, ఆసరా పెన్షన్లు సంవత్సరాల తరబడి ఇవ్వకుండా తాత్పర్యం చేయడం తో అనేకమంది పేదలు ఇబ్బందులు పడ్డారని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతుందే తప్ప ఆచరణలో తెల్ల రేషన్ కార్డ్స్ ఆసరా పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమని ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ సభల ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతాంగానికి రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీని పరిపూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ శత జయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాలను సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, గ్రామ కార్యదర్శి తురక రమేష్, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**జగిత్యాల, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సాగు నీటి సరఫరా మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ కుంగిపోయాయి . దీంతో కాళేశ్వరం ద్వారా సాగు నీరు అందించే భారం ఎస్ ఆర్ ఎస్ పి పై పడుతున్నప్పటికి సాగు నీటికీ ఇబ్బంది లేకుండా పది లక్షల ఎకరాలకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కాళేశ్వరం లోటు కనపడకుండా చర్యలు చేపట్టారు. ఖరీఫ్ లో ఉమ్మడి రాష్ట్రం కన్న ధాన్యం అధికంగా దిగుబడి వచ్చింది. రైతులను రుణ విముక్తులను చేసేందుకు రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు..సాగు యోగ్యమైన భూమి ఎంత మొత్తం అనే పరిమితి లేకుండా, ఏవిధమైన ఆంక్షలు లేకుండా రైతు భరోసా 26 నుండి అమలు చేయనున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మన్ నిది కింద రైతులకు ఎంత భూమి ఉన్న కేవలం 6000 మాత్రమే ఇస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎకరానికి 12000 ఇస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రోళ్ళ వాగు ఎనిమిదేళ్లుగా పూర్తి కాకపోవడంతో తో సాగు నీటి సమస్య ఏర్పడింది. గోదావరి నది పై సుమారు 15 ఎత్తి పోతల పథకం అండగా, గోదావరి లో నీరు లేక సాగు ప్రశ్నార్థకం అయింది. 11,946 ఎకరాల సాగు కు నీరు అందించేందుకు ఒక టీ ఏం సీ నీరు అవసరం అవుతుందని. సాగు నీరు విడుదల కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినం. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, 1టీ ఏం సీ నీరు విడుదలకు కృషి చేసినం. గతంలో బీ ఆర్ ఎస్ ఏం చేశారో గుర్తు చేసుకోవాలి. రోళ్ల వాగు సాంకేతిక లోపం తో తెగిపోయి, వందల ఎకరాల్లో భూములు కోతకు గురి అయ్యింది. ఉపాధి హామీ భూమి లేని కూలీలకు 12000 అందజేయనున్నది. యాసంగి లో కూడా సన్న రకాలకు రు.500 బోనస్ అందజేస్తాం



# గనుల పైన అంబులెన్స్‌లకు దిక్కులేదు కానీ. షాపింగ్ కాంప్లెక్స్‌ల కోసం ఆరాటపడుతున్న సింగరేణి యాజమాన్యం

- సింగరేణి ఆసుపత్రుల్లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి
- డాక్టర్లను పూర్తిస్థాయిలోకి అందుబాటులో ఉంచాలి
- ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలి




**రామగుండం, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి యాజమాన్యం ప్రతి గని పై అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించకపోవడం మూలంగా యువ కార్మికుల సురేష్ గుండెపోటుతో ప్రాణాలు వదలడం జరిగింది. గని పై ఉండే ప్రాథమిక వైద్య సదుపాయం కూడా సరిగా లేకపోవడం అంబులెన్స్ సకాలంలో గని పైకి చేరుకోకపోవడం మూలంగా సురేష్ అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. దీనికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే అని స్పష్టం చేస్తున్నాం. వాస్తవానికి గని కార్మికులకు సంక్షేమ సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపని సింగరేణి యాజమాన్యం బజార్లలో షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం పేరిట వేల కోట్లు ఖర్చు చేస్తూ కార్మికుల సొమ్మును ఇష్టం వచ్చినట్టు ఖర్చు చేస్తున్నది. ప్రతి గని పై అంబులెన్స్ సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి షాపింగ్ కాంప్లెక్స్ ల కోసం మాత్రం పరుగులు పెడుతున్నది. అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం సహకరించడంలో మేం వ్యతిరేకం కాదు. కానీ అదే స్థాయిలో సింగరేణి యాజమాన్యం గని కార్మికుల రక్షణ కోసం సంక్షేమ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. సింగరేణి ఆస్పత్రిలో ఎక్కడ కూడా మెరుగైన వైద్యం లేదు. తెల్ల గోళీలు ఎర్ర సూదులు అంటూ పాడిన పాట వందకు వందశాతం సింగరేణి ఆసుపత్రులకే వర్తిస్తుంది. డాక్టర్లు లేని వైద్యశాలలు కనీస మందులు కూడా అందుబాటులో లేకుండా సింగరేణి యాజమాన్యం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. సింగరేణి చైర్మన్ శ్రీ బలరాం గారు ఇప్పటికైనా వైద్య సదుపాయం విషయంలో దృష్టి సారించాలని కోరుతున్నాం. సురేష్ లాంటి యువ కార్మికులు బలికాకుండా సకాలం లో వైద్య సదుపాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులన్నీ సత్వరమే భర్తీ చేసి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మెరుగైన వైద్యం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని చైర్మన్ శ్రీ బలరాం గారిని కోరుతున్నాం.

# పీడిత ప్రజల విప్లవ పోరాట మహాయోధుడు లెనిన్

- సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



**నర్సంపేట, జనవరి 11(పీసీడబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జనవరి 21న హైదరాబాదులో జరుగు "లెనిన్ శత వర్ధంతి సభ" జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం చిర్ర సూరి మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా, మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకారులుగా మార్చి, ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. చిన్నతనం నుండి కష్టపడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తాడితప్పీడిత ప్రజల కోసం అనేక విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారని గుర్తు చేశారు. లెనిన్ జీవితాంతం చేసిన కృషి, రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. భారతదేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల మూలుగులను జలగల్లా పీల్చుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది శ్రమజీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదన తమ కుటుంబాల పోషణకే సరిపోవటం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు లేదా వలసలు పోవడం జరుగుతుందన్నారు. మరోవైపు దేశంలో క్రోనీ కాపిటల్ లిస్టులు దేశ సంపదలో 80%తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడీ సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. రోజురోజుకి పెరుగుతున్న పేద ,ధనిక అంతరాలను నిర్మూలించడానికి లెనిన్ చూపిన సోషలిస్ట్ విప్లవమే ఏకైక పరిష్కారమని అన్నారు. అందుకు లెనిన్ అన్ని వర్గాల పీడిత ప్రజలకు పోరాట దిక్సూచిలా నిలిచాడని కొనియాడారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న జరుగు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా నిర్వహించే సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తోపాటుగా భార్గవ, ఎన్ వేణుగోపాల్, కేజీ రామచంద్రం ,పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దీని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మైదం పాణి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్ లాల్ , జి. రవి, పృథ్వీరాజ్ , శేఖర్, కుమార్, అశోక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు భోజనం అందించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



**నర్సంపేట, జనవరి 11(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వీసి మరియు ఎం డి సజ్జనార్ ఆదేశానుసారం నర్సంపేట డిపో ఉద్యోగులకు భోజనం కొరకు ఆహార ప్యాకెట్లు అందజేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సంక్రాతి పండుగ సందర్భంగా ప్రయాణికుల యొక్క రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల ఉద్యోగులకు భోజనం చేసే సమయం తక్కువ గా ఉంటుందని బావించి వారికి భోజన సౌకర్య వెసులుబాటు కొరకు ఆహార పాకెట్లు అందిస్తున్నామని ఇది రేపు (ఆదివారం )మరియు 17న శుక్రవారం కూడా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ , సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి , సూపర్ వైజర్ లు, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు

జిల్లా సాంస్కృతిక సంఘంచే అవగాహన సదస్సు



**టేకుమట్ల, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాస ఉత్సవాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కళాకారుల సంఘం సారథి మైస ఎర్రన్న పాట ద్వారా వివరించడం జరిగింది హెల్మెట్ ధరించుకోవాలి సిగ్నల్స్ పాటించాలి. ఓవర్టేక్ చేయకూడదు స్పీడ్ గా డ్రైవ్ చేయకూడదు. మద్యం తాగి వాహనం నడపకూడదు. ఎడమ వైపు నుండే వెళ్లాలి. ట్రిపుల్ డ్రైవ్ చేయకూడదు. మొత్తానికి ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. వీటి మీద పాటలు పాడి జనాలకు అవగాహన కల్పించడం జరిగింది పాటల ద్వారానే జిల్లా సాంస్కృతిక సంఘము చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగర్స్ మైసే ఎర్రన్న కందికుంట్ల విజయకుమార్ దుప్పటి రవి మంకాల యాకూబ్ ఎండి ఖలీల్ పాషా కొండపర్తి స్వప్న కంచర్ల శ్యామల బండారి అనిత గడ్డం రజిత ఏనుగు తుల మౌనిక బిర్రు మహేందర్ పాల్గొనడం జరిగింది.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన బిజెపి నాయకులు

- దుగ్యాల రామచందర్ రావు గుర్రపు నాగరాజు



**టేకుమట్ల, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడాకారులకు బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దుగ్యాల రామ్ చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఇరువురు కలిసి అంకుశ పురం జట్టుకు క్రికెట్ కిట్లను అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి పండుగను జరుపుకున్న నవ చైతన్య స్కూల్ విద్యార్థులు

**టేకుమట్ల, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామం నాగచైతన్య స్కూల్ విద్యార్థులు ముందస్తు సంక్రాంతి పండుగను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్ మధు కరస్పాండెంట్ నారాయణ స్కూల్ స్టాప్ పాల్గొనడం జరిగింది ప్రధాన ఉపాధ్యాయులు రామ్ మధు మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా ముగ్గులు వేసి అందరిని అలరించడం జరిగిందని చెరుగడ్డలు పెట్టి పండగ వాతావరణం తలపించింది అని చెప్పారు.స్కూల్ టీచర్స్ గీతా రాణి మౌనిక ప్రియాంక నిషిత రాజేశ్వరి చైతన్య స్వరూప చైతన్య రామ్మూర్తి పాల్గొనడం జరిగింది.



# పాకాల చెరువు నుండి బయ్యారం చెరువుకు లిఫ్ట్ లింక్ చేయాలి

- పాకాల నుండి లిఫ్టు ద్వారా పంది పంపుల వాగులోకి నీటిని మళ్లిస్తే..
- బయ్యారం,గార్ల మండలాల సాగు సుస్థిరం చేయవచ్చు
- సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి







**బయ్యారం, జనవరి11(పిసిడబ్ల్యూ న్యూస్):**పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పంది పంపుల వాగుకు నీటిని మళ్లించి గ్రావిటీ ద్వారా బయ్యారం,గార్ల మండలాలకు లింకు గల పెద్ద చెరువులను సస్య శ్యామలం చేయ వచ్చని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.శనివారం బయ్యారం ఎగువన ఏజెన్సీ అటవీ ప్రాంతంలో నేల వంచ,ఇతర వాగులు, వంకలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు లిఫ్ట్ఇరిగేషన్ ద్వారా పాకాల చెరువుకి నీటిని మళ్లించి సస్యశ్యామలం ఏవిధంగా చేశారో, అదే విధంగా పాకాల చెరువులో నీటిని లిఫ్టు ద్వారా పంది పంపుల వాగుకు కలుప గలిగితే గార్ల, బయ్యారం చెరువులు కల నెరవేరుతుందని అన్నారు.ఈ ప్రాంతంలో రైతులు రెండు పంటలకు నిరాటంకంగా వారి భూములను సాగు చేసుకునేందుకు అవకాశం ఉన్నదని తెలిపారు.పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా కొత్తపల్లి, పోలారం, వేలుబల్లి, పుట్టల భూపతి గ్రామాలు సుమారుగా 12 నుంచి 15 కిలోమీటర్ల దూరం లో పందిపంపుల వాగులోకి నీటిని విదిల్చి,బయ్యారం మండలంలోని బీరోనిమడివ అటవీ ప్రాంతంలో పులిమడుగు ప్రదేశంలో రెండు గుట్టల మధ్యలో ఒక కిలోమీటర్ మేర ఆనకట్ట నిర్మించి నట్లయితే, రెండు టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం ఉంటుందని తెలిపారు. ఈ నీటిని రైతుల అవసరం మేరకు బయ్యారం చెరువుకి పందిపంపుల వాగు నుండి నీరు ప్రవహించే విదంగా చేస్తే, కాకతీయుల నాటి గార్ల, బయ్యారం పెద్ద చెరువులు,ఇతర కుంట లు జల కళతో ఆ ప్రాంతంలోని రైతులు సాగుభూములు సుమారుగా 30 నుంచి 40 వేల ఎకరాలు, రెండు పంటలను పండించుకోవచ్చని, తాగు నీరుకు అవకాశం ఉందని తెలిపారు. దీనిపై ములుగు ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారం తీసుకొని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ,నీటి లభ్యత తరలింపు విషయాలపై సమగ్ర విచారణ జరిపించి,ఏజెన్సీ ప్రాంతంలోని నీటిని వడిసి పెట్టి సక్రమంగా వినియోగించుకున్నట్లయితే సాగు,తాగు నీరు మహబూబాబాద్ జిల్లాకు బయ్యారం మండలానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గతంలో నియోజకవర్గాలలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు గెలవక పోవడంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు చక్కటి అవకాశాలు ఉన్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అదేవిధంగా ప్రభుత్వం నడిచే ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రాంతానికి ఎన్నిక కావడంతో వారి దృష్టి పెడితే అభివృద్ధి సులభతరం అవుతుందని ఆకాంక్షించారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేకమైన చోరువ తీసుకోవాలని కోరారు. మండల కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, పగడాల శీను, వీరబోయిన సంపత్, మండ నాగరాజ్,రాసమల్ల నాగేశ్వరరావు, రైతులు సదా,కిషన్, మల్లేష్,లడ్డు బాబు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాలకతీతంగా కలిసి పని చేయాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్

- సిరిసిల్ల జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరుకు కృషి
- కబ్జాకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి
- ప్రసాద్ పథకం కింద వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు
- దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి



**రాజన్న సిరిసిల్ల , జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాల కతీతంగా నాయకులంతా కలిసి పని చేయాలని కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ మాట్లాడుతూ, దివ్యాంగులు మనోధైర్యం తో నిత్య జీవితం కొనసాగిస్తారని, దివ్యాంగులకు అండగా ఉండటం మనందరి బాధ్యతని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 69 లక్షల 54 వేలు విలువ చేసే 674 పరికరాలను 322 దివ్యాంగులకు అలింకో సంస్థ ద్వారా నేడు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో వేములవాడ కేంద్రంగా 2 కోట్ల 50 లక్షల విలువ చేసే పరికరాలను 1930 మంది దివ్యాంగ సోదరి సోదరీమణులకు అందించామని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రాజకీయాల కతీతంగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నాయకులంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఎన్నికల తర్వాత అందరం ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలని అన్నారు. కబ్జా చేసిన పేద ప్రజల భూములను అధికారులు వెంటనే మణస్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కలెక్టర్‌కు సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో నవోదయ పాఠశాల మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కలిసి ప్రతిపాదనలు పంపామని అన్నారు. ప్రసాద్ స్కీం కింద వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం నమూనాలు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే ఎదురు మంజూరయ్యే అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.కార్పొరేటర్ స్థాయి నుంచి తాను నేడు కేంద్ర మంత్రి స్థాయి గా ఎదిగానని, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి పరిధిలో అభివృద్ధికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటానని అన్నారు. ధరణి ద్వారా జరిగిన అవక తవకలను సరి చేయాలని కేంద్ర మంత్రి కోరారు.జిల్లాలో దివ్యాంగులకు ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం, ప్రతి ఒక్కరికి 18 వేల వరకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని కేంద్ర మంత్రి ప్రశంసించారు. రాబోయే రోజులలో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు కరీంనగర్ జిల్లాలో గొప్ప స్థాయికి ఎదగడం తన వ్యక్తిగతంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 9 వేలకు పైగా దివ్యాంగులకు ఫించన్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చోరువతో దివ్యాంగులకు ప్రభుత్వ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన వాహనాల పెట్రోల్ ఇక్కడ నుంచే తీసుకునే విధంగా, దీని ద్వారా దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆదాయం లభించే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. నేడు జిల్లాలో 322 మంది దివ్యాంగులకు 674 ఉపకరణాలు పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో మరోసారి క్యాంప్ నిర్వహించే పెండింగ్ ఎవరైనా దివ్యాంగులు ఉంటే వారికి పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని, అదేవిధంగా కొంతమంది దివ్యాంగులకు ప్రత్యేకంగా జైపూర్ నుంచి కాలు తయారుచేసి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. 2024-25 సంవత్సరంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని, ఆలయ అభివృద్ధిలో కేంద్రమంత్రి సహకారం అందించాలని, వేములవాడలో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేశామని , అన్నదాన సత్రానికి 35 కోట్లు మంజూరు చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాద్ పథకం కింద నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్ కోరారు.రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చించి వేములవాడ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను సీ.ఎస్.ఆర్ కింద అభివృద్ధి చేయాలని అన్నారు. పిల్లలకు ఐఐటి, నీట్ శిక్షణ ఇట్టి ఇచ్చేందుకు సహకారం అందజేయాలని, సిరిసిల్ల జిల్లాలో నవోదయ పాఠశాల మంజూరుకు కృషి చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, అలింకో ద్వారా ఆగస్టు 4 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు క్యాంపు నిర్వహించి 675 మంది దివ్యాంగులను ఎంపిక చేసి 65 లక్షల పైగా విలువగల ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండి కలెక్టర్ ఆధ్వర్యంలో , ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిళ్ళు వంటి ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అంగవైకల్యంతో పుట్టిన ప్రజల అభ్యున్నతికి మనమంతా పనిచేయాలని అన్నారు.దివ్యాంగుల తో నడిపే పెట్రోల్ బంక్ నేడు చాలా బాగా జరుగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిరిగానే కరీంనగర్ జిల్లాలో కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు.దివ్యాంగులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కేంద్ర మంత్రివర్యులను, ప్రభుత్వ విప్ లను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వికలాంగుల సంక్షేమం అధ్యక్షులు రాము, సిరిసిల్ల మున్సిపల్ చైపర్సన్ కళా చక్రపాణి , వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుడు ఓబన్న 218వ జయంతి వేడుకలు

- నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, జనవరి 11,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట 15వ వార్డులో శనివారం రోజు జయంతి వేడుకలలో భాగంగా ఓబన్న ధైర్యవంతుడు పరాక్రమశాలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓదన్న 218వ జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి వడ్డెర కులస్తులకు జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రమంతా వారి జయంతిని అధికార పూర్వకంగా జరుపుకుంటున్నారు వడ్డెర సంచార జాతి కులమునకు చెందిన వడ్డెర ఓబన్న రేనాటి ప్రాంతంలో ఈయన జన్మించారు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో ఘర్షణలు జరిగినాయి ఘర్షణలు క్రమేపి సాయుధ పోరాటాలుగా మారినై ఆ పోరాటాల్లో ముఖ్యమైనది ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాట పోరులో సైన్యాధ్యక్షుడుగా వడ్డెర ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్రలో మర్చిపోరా నిధి వడ్డెర్లకు భయం లేదు పోరాటంలో ఉరుకులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న నరసింహారెడ్డి కి ముఖ్య అనుసరుడుగా తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడడంలో ముఖ్యపాత్ర పోషించిన ఓబన్న వడ్డెర జాతీయ కాదు సభ్య సమాజం గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# నాపాక సర్వతోభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల,జనవరి11(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్పాక గ్రామంలో నాపాక సర్వతోభద్ర దేవస్థానం(ఆది ఏకశిలా క్షేత్రం) జాతర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు . నాపాక ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు చెప్పారు.

# ఒక పర్యాటక కేంద్రంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి: మాజీ స్పీకర్ మధుసూదనాచారి





**చిట్యాల, జనవరి 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్పాక గ్రామంలో గత రెండు రోజులుగా నాపాక సర్వతోభద్ర దేవస్థానం(ఆది ఏకశిలా క్షేత్రం) జాతర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా ఆలయానికి విచ్చేసిన మాజీ స్పీకర్ మధుసూదనాచారి. ఆలయం ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇద్దరు ఎదురెదురుగా నవ్వుతూ పలకరించుకున్నారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారికి ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మాజీ స్పీకర్ మధుసూదనా చారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాపాక ఆలయ అభివృద్ధికి తన హయాంలో నిధులు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేసినట్లు మాజీ స్పీకర్ తెలిపారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** రేనాటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో శనివారం ఘనంగా జరిగాయి. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం చేశారని అన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచిన యోధుల్లో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. వడ్డే ఓబన్న కేవలం వడ్డెర కులానికి కాకుండా భారతదేశ ప్రజలందరి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం తెగించి పోరాడిన యోధుడు అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ జయంతిని అధికారికంగా నిర్వహించడం మంచి విషయమన్నారు. బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్, డిఆర్ఓ పవన్ కుమార్, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు పాలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సూర ఉప్పలయ్య, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేడు మకర సంక్రాంతి ఉత్సవం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 11(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, కరినగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలాక్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ గురుద్వార గ్రంధి సర్దార్ జస్బీర్ సింగ్, వక్తగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జి హాజరవుతారని పేర్కొన్నారు. హిందూ బంధువులు, స్వయం సేవకులు మకర సంక్రాంతి ఉత్సవంలో కుటుంబాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## బ్లూ బెల్స్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో శనివారం రోజున సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా బంతిపూలు మామిడి తోరణాలు, అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, పతంగులు, చెరుకుగడలతో అందంగా అలంకరించారు. రకరకాల బొమ్మలతో బొమ్మల కొలువును అందంగా ఏర్పాటు చేశారు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీజంగా సునీత మనోహర్ రెడ్డి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పొంగలి ప్రసాదం వండి అందరికీ పంచిపెట్టారు. భోగి పండుగతో సంక్రాంతి సంబరాలు మొదలవుతాయి. భోగి అంటే భోగభాగ్యాలను ప్రసాదించే రోజు అని అర్థం. ఈరోజు సూర్యోదయానికి ముందు నిద్ర లేచి స్నానం చేసి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు, అందమైన రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెడతారు భోగి రోజున రైతులందరూ తమ ఇంటికి వచ్చిన కొత్త ధాన్యంతో ప్రసాదం వండి దేవుడికి నైవేద్యంగా పెడతారు. తర్వాత రోజు మకర సంక్రాంతి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు అందువలన మకర సంక్రాంతి అని పేరు వచ్చింది. సంక్రాంతి రోజున పిండి వంటలు చేసుకుని కొత్త బట్టలు ధరించి ఇంటిల్లిపాది ఆనందంగా గడుపుతారు. సంక్రాంతి మరుసటి రోజు కనుమ ఈ రోజున రైతులందరూ తమ ఇంట్లో ఉన్న పశువులను అందంగా అలంకరించి పూజలు చేసి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని దేవుని వేడుకుంటారు. అని సంక్రాంతి ప్రత్యేకతను అందరికీ వివరించారు అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. చివరగా భోగి మంటలు వెలిగించి సంక్రాంతి పాటలకు నృత్యాలు వేస్తూ ఆనందంగా గడిపారు. విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గన్నేరువరం బీజేపీ మండల అధ్యక్షులుగా తిప్పర్తి నికేష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గత కొన్ని వారాలుగా గన్నేరువరం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా ఎవరు ఎన్నిక అవుతారని ఎంతో ఉత్కంఠభరితంగా సాగినా పోటీకి తెర పడింది. ఆ అవకాశం గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన మండల యువ నాయకుడైన తిప్పర్తి నికేష్ ను వరించినది. బజరంగ్దల్ కార్యకర్తగా,శివాజీ యూత్ అధ్యక్షడుగా,గతంలో గన్నేరువరం బీజేవైఎం మండల అధ్యక్షులు గా,పనిచేసిన నికేష్ తదనంతరం జిల్లా యువమోర్చా కార్యదర్శిగా, మరియు ఉపాధ్యక్షులుగా,పని చేసినారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా తిరిగి మండలానికి చెందిన కీలక బాధ్యత స్వీకరించడం పట్ల పార్టీ క్యాడర్ ముఖ్యంగా నాయకులు అందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు, తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి. సంజయ్ కుమార్ ఆశీస్సులతో ఎల్లపుడు మండలంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలను, నాయకులను కలుపుకొని శాయశక్తుల కృషి చేస్తానని తిప్పర్తి నికేష్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటందుకు సిద్ధంగా ఉంటాం అని అన్నారు. నా నియామకానికి సహకరించిన కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రివర్యులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి కి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ కి, నాగేశ్వర్ రెడ్డి కి,బాస సత్యనారాయణ కి, కొమల ఆంజనేయులు కి, ఓడేల్ కి,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్కి, మాడ వెంకట్ రెడ్డి కి,లక్ష్మీ నారాయణకి,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశంకి, గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కర్ కి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి కి, సొల్లు అజయవర్మ కి, ఎలేటి చంద్రారెడ్డి కి,గుంటుక శంకర్ కి, బోద భాస్కర్ రెడ్డి, మచ్చ బాలరాజు, విలసాగరం రామచంద్రం, అరికాంతపు అనిల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రారంభానికి నోచుకోని పాకాల ఆడిటోరియం

- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట, జనవరి 11(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మున్సిపాలిటీలోని 8 వ వార్డులో ప్రారంభానికి నోచుకోని పాకాల ఆడిటోరియంను బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్స్ ,నాయకులతో కలిసి సందర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. నర్సంపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆనాడు టఫ్రీడ్కో నుండి నర్సంపేట పట్టణ ,నియోజకవర్గ ప్రజల సౌకర్యంలకు పెళ్లిళ్లకు ఇతర కార్యక్రమాలకు తక్కువ ధరకే ఏసీ ఆడిటోరేడియం తీసుక రావాలని, సంస్కృతి సంప్రదాయాలకు నిలవుగా అందుబాటులో ఉండాలని ,రాష్ట్ర , జిల్లా స్థాయి అధికారిక రివ్యూలు, సభలు, సమావేశాలు, సంస్కృతిక కార్యక్రమాలు తదితర సమావేశాలకు సెంట్రల్ ఏసీతో కూడినటువంటి ఆడిటోరియాన్ని ఆనాడు నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు 95 శాతం పనులు పూర్తి చేశాం గెలిచిన ఎంఎల్ఏ కానీ గెలిచినటువంటి ముఖ్యమంత్రి కానీ, ఎందుకంటే ముఖ్యమంత్రి చేతుల్లోనే మున్సిపల్ శాఖ ఉన్నది , ఎవరు కూడా ఇటు కన్నెత్తి చూడలేదు 14 నెలలు అవుతుంది ఇప్పటి వరకు ఆనాడు ఎలా ఏ స్థితిలో అయితే ఉందో అదే స్థితిలో ఉంది ఒక్క అంగుళం కూడా పని ముందుకు జరగలేదు. 14 నెలల నుండి 6 కొట్లా 50 లక్షల రూపాయిలు ఖర్చు పెట్టీనా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాక పోవడం సిగ్గు చేటు కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద దృష్టి లేదు , ఏమైనా కాంట్రాక్టుల పైన దృష్టి ఉన్నది టఫ్రీడ్కో నిధులన్నీ కూడా దొంగ జీవో లు అని దుష్ప్రచారం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవాళ టెండర్ల రూపంలో వాళ్ళ సొంత ఏజెన్సీ తో ఎంఎల్ఏ ఎలా పనులు చేస్తున్నారు ఇప్పటికైనా పాకాల ఆడిటోరియం, నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలకు ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్, ఫిష్ మార్కెట్ కూడా అన్ని కలిపి ఒకే జీవో లో ఉన్నవి ఏసీ స్టోరేజ్, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు ఉన్నటువంటి మార్కెట్ కూడా 7 కోట్ల రూపాయలతో తీసుకు రావడం జరిగింది అది కూడా పెండింగ్లో ఉన్నది. నర్సంపేట పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల పనులు ఆనాడు నేను తెచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినటువంటి నిధులు ఇప్పటివరకు ఖర్చు పెట్టకుండా కేవలం ఆ టెండర్లు ఎలా దక్కించుకోవాలి అనే దాని పైన దృష్టి పెట్టి నారు తప్ప ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడే పనుల పట్ల ఒక్క సమీక్ష లేదు, జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదు, జిల్లా కలెక్టర్ కూడా ఒక్కసారి కూడా ఇటువైపు చూడలేదు టూఫడ్కో నిధులకి చైర్మన్ అయినా కలెక్టర్ ఈ మధ్య నేను అడుగుతే ఆశ్చర్యకరంగా సమాధానం చెప్పారు. పాకాల ఆడిటోరియం నిర్మాణంలో ఉంది అని నేను ఎప్పుడు వినలేదు అని స్థానికంగా ఎవరు కూడా నా దృష్టికి తీసుకురాలేదు అని చెప్పారు నిధులు ఖర్చు పెట్టాలి పేదవర్గాలకు అన్ని అందుబాటులోకి తీసుకురావాలి, ముఖ్యంగా నర్సంపేట పట్టణ అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి లేకపోతే ఎక్కడెక్కడైతే పనులు ఆగిపోయి ఉన్నాయో (,ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్, ఫిష్ మార్కెట్,పార్క్) ఇతర పనులు దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని పిలుపునిచ్చారు. పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు , బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు , కౌన్సిలర్స్, పట్టణ కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ మరియు యూత్ కమిటీ బాధ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రజకులను కించపరిచేలా మాట్లాడిన చిట్టిబాబును అరెస్టు చేయాలి

- గన్నేరువరం రజక సంఘం ఆధ్వర్యంలో చిట్టిబాబు దిష్టి బొమ్మ దహనం




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: 24/7 టీవీ డిబేట్లో రజకులను హేళన చేసే విధంగా చులకన భావంతో మాట్లాడిన సినీ రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబు దిష్టిబొమ్మను గన్నేరువరం మండల రజక సంఘం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులను కించపరిచేలా టీవీ డిబేట్లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలని రజక జాతికి చిట్టిబాబు వెంటనే భహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే 24/7 న్యూస్ చానెల్ కూడా దీనికి భాధ్యత వహించి వారి చానెల్లో చిట్టి బాబుతో క్షమాపణలు చెప్పించాలని లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం గన్నేరువరం పోలీస్ స్టేషన్లో చిట్టిబాబుపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునిగంటి నాగరాజు, గౌరవ అధ్యక్షులు మునిగంటి మొండయ్య, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు మునిగంటి మల్లయ్య, ఉపాధ్యక్షులు మునిగంటి సత్తయ్య, తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాములు, కోశాధికారులు శ్రీధర్,మునగంటి లింగయ్య కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కళాశ్రీ సాహితీ వేదికపై సినీ- సాహిత్య ప్రముఖులు

- అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి, అలిశెట్టి రచనలు, అక్షర కర దీపికలు
- జగిత్యాల జిల్లాలో ప్రముఖ సినీ నటుడు బలగం సత్తన్న



**జగిత్యాల, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల జిల్లా అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక శ్రీ సుఖీభవ హాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమంలో అలిశెట్టి చిత్రపటానికి పూల మాలలు వేసి రేండు నిమిషాలు వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ నటుడు బలగం సత్తన్న మాట్లాడుతూ అలిశెట్టి రచనలు అక్షర దీపికలు అని కొనియాడారు. జగిత్యాల పురపాలక చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ కళలకు కళాకారులకు, సాహితీ వేత్తలకు జగిత్యాల నిలయం అని, పీడిత ప్రజల పక్షాన అలిశెట్టి రచనలు కొనసాగాయని ఇక నుండి తెలంగాణ ప్రభుత్వం అలిశెట్టి పేరు మీద అవార్డు ఇవ్వాలని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరుతున్నామని అన్నారు. తెలంగాణ అలిశెట్టి రాష్ట్ర స్థాయి పురస్కారాలను డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, డాక్టర్ పొన్నం రవిచంద్ర, గాయకుడు మురళీ మధు, డాక్టర్ రాధ కుసుమ, డాక్టర్ డి. వాణి, మాదారపు వాణిశ్రీ లకు బలగం సత్తన్న, చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్ చేతుల మీదుగా అందజేశారు. కవులు కళాకారుల పాటలు, కవిత గానం అలరించాయి. చిన్నారి సేజల్ సాన్వి భరత నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రోగ్రాం కన్వీనర్ ఏ వి ఎన్ రాజు, సంధాన కర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కరాజు శ్రీ లక్ష్మీ, ఉజగిరి జమున, డాక్టర్ చిందం అంకారపు సునీత, శ్రీరామోజు సంగీత, ఓదెల గంగాధర్, బోగ అశోక్, మాడిశెట్టి శ్రీనివాస్, కాసు మహేందర్ రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, కొమురవెల్లి లక్ష్మీ నారాయణ, రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్తో మీడియా సమావేశంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్



**జగిత్యాల, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూజగిత్యాల జిల్లా ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు, బి ఆర్ యస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు, మహిళ సోదరిమనులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కేస్ విషయంలో కావాలని అక్రమ కేసులు పెట్టడం, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదుర్కోవడానికి సిద్ధం అని. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని. గ్యారంటీలు, హామీలు అమలు చేయడం లేదు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, టి యస్ ను టి జి గా మార్చడం ఇటువంటి మార్పులే. రైతు రుణమాఫీ ఇంకా కాలేదు. రైతు భరోసా ఏది. 15 వేలు ఇస్తామని 12 వేలు ఇస్తామని చెప్పడం. హామీలు, ప్రభుత్వ వైఫల్యం గురించి మాట్లాడుతున్నందున కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్నారని. ప్రజల దృష్టి మరలుస్తున్నారని. అని పేర్కొన్నారు. రైతులు నాట్లు వేయడం, కొన్ని ప్రాంతాల్లో నాట్లు అయిపోయినా ఇంకా నీటి విడుదల లేదని. కేసీఆర్ హయాంలో రైతులకు నీటి వసతి గురుంచి రెండు నెలల ముందే సమీక్ష సమావేశము ఏర్పాటు చేసి నీటి విడుదలకు చర్యలు తీసుకునే వారు. రిజార్వయర్లు నింపి దాని ద్వారా చెరువులు, ఎత్తి పోతల పథకం ద్వారా తొందరగా నీళ్లు అందించాలని పేర్కొన్నారు. పెద్దలు జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం మంచి పద్ధతి కాదని. చెప్పారని దీనికి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పెద్దలు మీరు కూడా సీఎం కి చెప్పండి. కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని. మేము మా ప్రభుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో ఇటువంటి మాటలు మాట్లాడలేదని. గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత గురుంచి అనుచితంగా మాట్లాడితే ఊరుకోబోమని. ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు. కేసీఆర్ గారు తెలంగాణ ను భారతదేశంలో నెంబర్ 1 గా నిలిపారని. తెలిపారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ఎంపీ కవిత, హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ సహకారంతో రోళ్లవాగు ప్రాజెక్ట్ పునరుద్ధరణ 0.25 టి యం సి నుండి 1.టి యం సి. పెంచడం జరిగిందని. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు ఎందుకు గుర్తుకు రాలేదు. రోళ్లవాగు ప్రాజెక్ట్ మరో కమిషన్ ల ప్రాజెక్టు అనడం. మీరు విచారణ చేపట్టండి ఇదివరకే మాజీ మంత్రివర్యులు ఈశ్వర్ పత్రిక ముఖంగా చెప్పడం జరిగిందని. రైతులు నీటి గురుంచి కొట్లాడే పరిస్థితి ఉందని. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా లేదు. మహాలక్ష్మి 2500 లేవు, పెన్షన్ పెంపు లేదు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ. ప్రజల దృష్టి మరల్చాడానికే సీఎం ప్రయత్నమని. అక్రమ అరెస్టులు, నిర్భందాలు తప్ప ఏమి లేదు అని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ గట్టు సతీష్, జగిత్యాల రూరల్ ఆయిల్నేని ఆనంద్ రావు, సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు,రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, చాంద్ పాషా,నరేష్, వొద్నాల జగన్, రమేష్, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గన్నేరువరం నేతన్నల క్షీరాభిషేకం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: చేనేత, మరమగ్గాల కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నేతన్న పొదుపు, నేతన్న భద్రత, భరోసా, అభయ హస్తం పథకాలను అమలు చేసేందుకు జీవో జారీ చేయడాన్ని హర్షిస్తూ శనివారం గన్నేరువరం మండల కేంద్రంలోని పద్మశాలీలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు తెల్ల అంజయ్య, ఉపాధ్యక్షుడు బూర శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు వడ్నాల అంజయ్య, వడ్నాల బలరాం, తేల్ల మహేందర్,బూర లక్ష్మణ్, తెల్ల రాజయ్య, అకేన కనకయ్య, వేముల కృష్ణారి,వెంగళ కమల మనోహర్,గాలి శేఖర్,సబ్బని మహేష్,తెల్ల బాలయ్య, వేముల రవి కుమార్, చిప్ప హరీష్, బూర మల్లయ్య,తెల్ల రాజవీరు,ఆకన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# 21 మండలాలకు కొత్త అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్‌లను ప్రకటించిన బిజెపి...

- బిజెపి మరింత బలోపేతం చేసే దిశలో నూతన మండల అధ్యక్షుల ఎంపిక...
- సామాజిక సమీకరణలు, అందరి అభిప్రాయాల సేకరణ, ఆమోదంతోనే నూతన మండల అధ్యక్షుల నియామకం..
- పార్టీ కోసం కమిటెడ్ తో పనిచేసే వారికి అవకాశాలు ఉంటాయి..
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లా పార్టీ 21 మండలాలకు శనివారం రోజున కొత్త అధ్యక్షులు , డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లను నియమించింది. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముఖ్య సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల పరిశీలకులు సంకినేని వెంకటేశ్వరరావు కొత్త మండల అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానంగా మండల అధ్యక్షుల నియామకం విషయంలో అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ముందుగా బూత్ కమిటీ, క్రియాశీలక సభ్యులు, మండల సీనియర్ నాయకుల అభిప్రాయాలు, జిల్లా కు చెందిన ముగ్గురు సీనియర్ నేతలతో త్రిసభ్య కమిటీని ఏర్పాటుచేసి , కోర్ కమిటీ నిర్ణయం, రాష్ట్ర పార్టీ సూచన మేరకు కొత్త అధ్యక్షుల ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కొత్త అధ్యక్షుల నియామకాన్ని చేపట్టడం జరిగిందన్నారు.పార్టీ పదవులు రాని వాళ్ళు ఎవరు నారాజ్ కావద్దని, కమిటెడ్ తో పనిచేసే వారికి పార్టీలో పుష్కలమైన అవకాశాలు ఉంటాయన్నారు.పార్టీ ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకునే దిశలో నిరంతరం పనిచేయాలని, ముఖ్యంగాపార్టీ బలోపేతం కోసం తగిన కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కొత్త మండల అధ్యక్షులు మండల , కమిటీ , మోర్చా ల నిర్మాణాన్ని పూర్తిచేసి , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , మేకల ప్రభాకర్ యాదవ్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకట్ రెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ ,జిల్లా ఎన్నికల ఇంచార్జ్ గుర్రాల వెంకట్ రెడ్డి , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , జిల్లా కార్యదర్శి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు. **బిజెపి మండల కొత్త అధ్యక్షులు వీళ్లే: కరీంనగర్ రూరల్-మాడిశెట్టి ...** సంతోష్, , కొత్తపల్లి జోన్ ముతూనూరి హరీష్, కొత్తపల్లి రూరల్-కుంట తిరుపతి, కరీంనగర్ సౌత్ జోన్ -బండారు గాయత్రి, మానకొండూరు-కంది రాజిరెడ్డి, శంకరపట్నం-ఏనుగుల అనిల్, బెజ్జంకి-కొలిపాక రాజు, ఇల్లంతకుంట-భూమల అనిల్, గన్నేరువరం-తిప్పర్తి నికేష్, హుజురాబాద్ టౌన్ -తూర్పాటి రాజు, జమ్మికుంట టౌన్ -కోలకాని రాజు (రవి ప్రసాద్), ఇల్లందకుంట-బైరెడ్డి రమణారెడ్డి, వీణవంక -బత్తిని నరేష్ గౌడ్, కమలాపూర్ - ర్యాకం శ్రీనివాస్, చొప్పదండి టౌన్-చిల్ల శ్రవణ్ కుమార్, చొప్పదండి రూరల్-మొగిలి మహేష్, రామడుగు-మోడీ రవీందర్, గంగాధర-పంజాల ప్రశాంత్ గౌడ్, బోయిన్పల్లి-ఈదపల్లి పరుశురాం, మల్యాల -గాజుల మల్లేశం, కొడిమ్యాల -బండ నరసింహారెడ్డి లతోపాటు డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లు గా పండి శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్ వేముల, వేముల అనిల్ కుమార్, అడిచర్ల రాజు, అప్పాని తిరుపతి, దాసరపు నరేందర్, బుర్ర మల్లేశం , బత్తిని సాయి గౌడ్, అరికంతాపు అంజిరెడ్డి, రావుల వేణు, దొంతుల రాజకుమార్, గుత్తికొండ రాంబాబు, దాసరి భాస్కర్, బండారి సుధాకర్, గుండేటి శివకుమార్, గొల్ల గట్టయ్య, ఉప్పు శ్రీనివాస్, సదాల భాస్కర్, ఊదరి నరసింహాచారి, సంగాని రవి, చల్ల శ్రీనివాస్ రెడ్డి లు నియమితులయ్యారు.

# క్రెడాయి ప్రపోర్టి షో ప్రాంభించిన మంత్రి, ఎమ్మెల్యే








**హనుమకొండ ప్రతినిధి, జనవరి 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని వడ్డేపల్లి PGR గార్డెన్స్‌లో రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా CREDAI PROPORTY SHOW 3RD EDITIONను తెలంగాణ రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగల వెంకట్రాంరెడ్డి,రెడ్ రాష్ట్ర క్రాస్ ఇసి మెంబర్ ఇవి శ్రీనివాస్, మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 1999 ఢిల్లీలో ప్రారంభమైన క్రెడాయి సంస్థ అంచాలంచెలుగా ఎదుగుతూ దేశ వ్యాప్తంగా రావడం గొప్ప పరిణామం. అభివృద్ధి పరమైన కార్యక్రమాలతో పాటుగా సామజిక సేవ కార్యక్రమాలు చేయడం పట్ల మంత్రి అభినందించారు. సగటు మధ్యతరగతి కుటుంబానికి అనుగుణమైన కలల సౌదానికి క్రెడాయి సంస్థ ఒక అద్భుత వేదిక అని అన్నారు. ఈ సంస్థ లో గృహ నిర్మాణం తో పాటు గృహోపకారణాలు కూడా అందుబాటులో ఉండటం చాలా గొప్ప విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వారికి అనుగుణమైన అవకాశాలు కలుగుతాయని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి. హైదరాబాద్ తరువాత అతిపెద్ద రెండో పెద్ద నగరం వరంగల్, హనుమకొండ, ఖాజిపేట త్రినగరం అని అన్నారు. ఇటీవలే ప్రజా ప్రభుత్వ నాయకత్వంలో 6000 వేల కోట్లతో అభివృద్ధి కార్యకమాలకు శ్రీకారం చుట్టిన విషయం గుర్తు చేసిన మంత్రి. రైలు మార్గం, ప్రధాన జాతీయ రహదారులు, విద్య రంగాల్లో కాకతీయ యూనివర్సిటీ, KITS, NIT, వైద్యరంగంలో MGM, కాకతీయ మెడికల్ కాలేజ్ ఉన్నాయని అన్నారు.అన్ని విధాలుగా అభివృద్ధికి యోగ్యమైన ప్రాంతంగా హనుమకొండ నగరం ఉందని, ఇలాంటి ప్రపోర్టీ షో లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రియల్టర్, కన్స్ట్రక్షన్ లకు పూర్తి స్వేచ్ఛయుత వాతావరణం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొంత మేర రియలస్టేట్ రంగం వెనక్కి తగ్గిందని రానున్న రోజుల్లో డబల్ స్పీడ్ లో పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి,నేషనల్ ఈసి మెంబర్ రామచంద్రారెడ్డి, క్రెడాయి వరంగల్ సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.అమరేందర్ రెడ్డి,ఎస్. అమర్లింగేశ్వర్ రావు,ఎం.రవీందర్ రెడ్డి,సాధారణ కార్యదర్శి జె.మనోహర్,సంయుక్త కార్యదర్శి ఎల్.రజినీకాంత్ రెడ్డి,ఎం.రాజ్ కుమార్, జి.రాజేందర్ రెడ్డి కోశాధికారి ఎ.వెంకట మల్లా రెడ్డి,ఆర్గనైజేషన్ సెక్రటరీ వరుణ్ కుమార్ అగర్వాల్ మరియు యూత్ వింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలకు నీళ్లు కరువయ్యాయి..

- మానకొండూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలం చొక్కారావుపల్లె వాటర్ సంపును శనివారం మానకొండూరు నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్ గ్రామస్తులతో కలిసి పరిశీలించారు, ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు నిధులు ఇవ్వక ప్రజలు సతమతవుతున్నారని. నీటి ఎదుటిని తీర్చే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని.. ఎమ్మెల్యే నిధులతో గన్నేరువరం గ్రామ చవడి వద్ద ఉన్న వాటర్ ప్లాంట్ ను కూడా పునర్ధించాలని గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. గత కొన్ని రోజుల నుండి మంచి నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పండుగ పూట పట్టించుకునే వారు లేరని పేరుకే లీడర్లు.. అని అన్నారు. ఎమ్మెల్యే స్పందించి త్వరగా నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.. ఈ కార్యక్రమంలో తాటికొండ తిరుపతి,బత్తిని శేఖర్, బోయిని ప్రశాంత్, మహంకాళి కృష్ణ, మల్లేష్,సాగర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మేడ్చల్,11జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమత యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ముగ్గుల పోటీలలో ముఖ్య అతిధిగా పాల్గొని గెలుపొందిన మహిళలకు నగదు బహుమతులు అందించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ చీరాల నర్సింహా, కొత్త దుర్గమ్మ, కంటెస్టెడ్ కార్పొరేటర్ బొమ్మక్ రమేష్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆసర్ల మౌనిక బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో విజ్ఞాన్ కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా పిల్లలు గాలిపటాలు ఎగురవేయడం. రంగురంగుల ముగ్గులు వేయడం. గొబ్బెమ్మలు. హరిదాసులు. గంగిరెద్దులు లాంటి వేషధారణలతో ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్, ప్రిన్సిపాల్ భాను చైతన్య మాట్లాడుతూ అన్ని రకాల పంటలు ఇంటికి చేరుకున్నవేల రైతులు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రాంతి అని సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను పిల్లలకు తెలియజేయడం జరిగింది, పాఠశాల ఉపాధ్యాయులు నాందేవ్,లత,మమత, సమంత,శిరీష, రేణుక,శ్వేత,లాస్య తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గోదారంగనాదస్వామి గోదాదేవి కళ్యాణం

**కోరుట్ల, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం శ్రీ గోదారంగ నాదస్వామి గోదాదేవి కళ్యాణం ఘనంగా జరిగింది.కళ్యాణ్ మహొా త్సవంలో అత్యధిక భక్తులు హాజ రైనారు కల్యాణ అనంతరం శ్రీ రంగనాథ గోదాదేవి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందారు తీర్థప్రసాదాలు స్వీకరించారుఈ కార్యక్రమంలో ఆలయ అధ్య క్షులు పరిమి నరసయ్య గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేంద ర్ కౌన్సిలర్ జక్కని సుజాత కుం దన్ తోపారపు రాజేందర్ వాల్కోట్ పురుషోత్తం ప్రోహార్ హేమ చందర్ తోపారం నాగయ్య ఆర్మూర్ పోచ య్య పడిగెల వెంకటే ష్ శ్రీ నివాస్ కంఠం శరత్ కుమార్ భక్తులు పాల్గొన్నారు

## జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ముందస్తు సంక్రాంతి సంబ రాలు



**కోరుట్ల, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో శని వారం సంక్రాంతి సంబరాలు ఘ నంగా జరిగాయి.విద్యార్థులతో ముగ్గుల పోటీ నిర్వహించడం జరి గింది సంక్రాంతి సంబరాల భాగం గా సంక్రాంతి అలంకరణలో భాగం గా పాలు పొంగించడం సంక్రాంతి పండుగ గారెలు సకినాలు అరిసె లతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఇల్లెం దుల శ్రీనివాస్ మాట్లాడుతూ వి ద్యార్థిని విద్యార్థులకు మన పం డుగల సాంప్రదాయాన్ని తెలిపేం దుకు ఇటువంటి కార్యక్ర మాలు ప్ర తి సంవత్సరం కాలేజీలో నిర్వహి స్తామని అన్నారు. కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీని వాస్ ప్రిన్సిపాల్ సంతోష్ వైస్ ప్రిన్సి పాల్ రాజు అధ్యాపక బృందం పా ల్గొన్నారు

## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

**కోరుట్ల, 11జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ రజియోద్దీన్ అక్తర్ జానీ ఎన్నికైన సందర్భంగా శనివారం ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్తర్ జానీ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రహీమోద్దీన్ రెహమాన్ మదర్ ఫెరోస్ సల్లు కలీమ్ ముఖిమ్ సుమేర్‌లు పాల్గొన్నారు.

